## గౌరవనీయ శ్రీ జస్టిస్ E.V. వేణుగోపాల్

## క్రిమినల్ రివిజన్ కేసు Nos.520 & 807/ 2017

ఉత్తర్వు:

1. ఈ రెండు రివిజన్ కేసులు సంగారెడ్డిలోని ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు (S.C & S.T (PoA) చట్టం)-cum-V అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి తేదీ 20.01.2017న Crl.M.P.No.226 of 2016 లో Crl.A.No.158 of 2015 లో ఆమోదించిన ఉత్తర్వు నుండి ఉత్పన్నమవుతాయి; మరియు ఈ కేసుల్లో పార్టీలన్నీ ఒకటే కావడంతో, ఈ ఉమ్మడి ఉత్తర్వు ద్వారా ఈ రెండు రివిజన్ కేసులను పరిష్కరించడం సముచితమని నేను భావిస్తున్నాను.
2. ఈ ప్రొసీడింగ్స్ లోని ఇరువర్గాలను మన సౌలభ్యం కొరకు Crl.R.C.No.520/2017లో ఉన్నట్లుగా సూచించబడును.
3. వాస్తవిక సందర్భం ప్రకారం, ఇక్కడ ప్రతివాది నెం.1 దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా, పిటిషనర్‌ను సెక్షన్ 498-A, IPC కింద శిక్షార్హమైన నేరానికి సంబంధించి, సంగారెడ్డిలోని జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ (ప్రొహిబిషన్ & ఎక్సైజ్ నేరాలకు ప్రత్యేక కోర్టు) వద్ద C.C.No.117/2011లో విచారించబడింది, అందులో ప్రతివాది నెం.1ని P.W.1 గా విచారించారు. పూర్తి విచారణ తరువాత, ఆ క్యాలెండర్ కేసు తేదీ 29.01.2013న పిటిషనర్‌ని నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పు జారీ చేసింది. ఆ తీర్పు పై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ప్రతివాది నెం.1, సంగారెడ్డిలోని ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు (S.C & S.T (PoA) చట్టం)-cum-V అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి గారి యందు Crl.A.No.158 of 2015 ని దాఖలు చేశారు. అయితే అప్పీల్ పెండింగ్‌లో ఉన్నప్పు , ప్రతివాది నెం.1 Crl.M.P.No.226/ 2016 ని క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 391 కింద దాఖలు చేసి, ఆమెకు అదనపు సాక్ష్యాలు సమర్పించేందుకు అనుమతించాలని అప్పిలేట్ కోర్టును కోరింది. దర్యాప్తు అధికారి పక్షపాత వైఖరి ప్రదర్శించి, అవినీతిపూరితంగా ప్రవర్తించి, నిర్లక్ష్య ధోరణితో విచారణను నిర్వహించడమే కాకుండా, కోర్టు ముందు సరైన సాక్ష్యాలు సమర్పించనందున, పిటిషనర్‌ను IPC సెక్షన్ 498-A కింద C.C.No.117/2011 లో అన్యాయంగా విడుదల చేయడమైందని ఆ అభ్యర్థన యొక్క కారణం.
4. అప్పిలేట్ కోర్టు ముందు Crl.M.P.No.226/2018 లో పిటిషనర్ అయిన ప్రతివాది నెం.1 వాదన ఏమిటంటే, తాను పిటిషనర్, స్వాతి, జేమ్స్, భుక్య సైదమ్మ మరియు ఇతరులపై

పోలీసులకు ఫిర్యాదు చేసింది, అది Cr.No.2/2008, సెక్షన్ 498-A మరియు 494 IPC సెక్షన్ల కింద నమోదు చేయబడింది. కానీ తరువాత పోలీసులు IPC సెక్షన్ 494 మరియు వరకట్న నిషేధ చట్టంలోని సెక్షన్లు 3 మరియు 4 మరియు ఇతర చట్ట నిబంధనలను చేర్చకుండా కేవలం IPC సెక్షన్ 498-A కింద పిటిషనర్ పై మాత్రమే ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. దర్యాప్తు అధికారి పిటిషనర్‌తో కలిసి ప్రతివాది నెం.1 మరియు ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మరియు సెక్షన్ 161 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం వారి నుండి తీసుకున్న వాంగ్మూలాన్ని, ఫిర్యాదుకి విరుద్ధంగా తయారు చేసి పిటిషనర్ కి సహకరించే విధంగా హడావిడిగా ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ఆమె భౌతిక మరియు డాక్యుమెంటరీ సాక్ష్యాలను అందించినప్పటికీ, దర్యాప్తు అధికారి ఉద్దేశపూర్వకంగా వాటిని పరిశీలించకుండా ప్రతివాది నెం.1కి అనుకూలంగా దాఖలు చేయలేదు. పిటిషనర్ అదనపు కట్నం కోసం మరియు ఆమె పిల్లలకు కలగడం లేదనే సాకుతో ప్రతివాది నెం.1ని శారీరకంగా మరియు మానసికంగా వేధించాడని తెలిపారు. పిటిషనర్ యొక్క అన్యాయమైన డిమాండ్లను నెరవేర్చడానికి, ప్రతివాది నెం.1 గారి తండ్రి తన భూమి ఆస్తులను అమ్మి, వాటి ద్వారా వచ్చిన డబ్బుని పిటిషనర్ కి ఇచ్చారు, అయినప్పటికీ, పిటిషనర్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదు మరియు అతను తీసుకున్న డబ్బులని కూడా దుర్వినియోగం చేశాడు. పైగా వీరి ఇరువురి వివాహ బంధం కొనసాగుతున్నప్పటికీ, పిటిషనర్ స్వాతి అనే అమ్మాయిని, పెళ్లి చేసుకున్నాడు. పిటిషనర్ వివిధ ఆస్తులను స్వాతి పేరిట, అతని సోదరుడి పేరిట, అలాగే అతని స్నేహితుడు మాధవ్ రెడ్డి పేరిట కొనుగోలు చేశారు. పిటిషనర్ ఒక సాధారణ ఇండస్ట్రియల్ ఫిట్టర్ 'గ్రూప్ C' ఉద్యోగి మరియు అతనికి జీతం కూడా తక్కువగా వస్తుంది. అయినప్పటికీ, ఆమె తండ్రి ఇచ్చిన మొత్తంతో అతను బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించాడు. పిటిషనర్ మరొక మహిళ అయిన స్వాతితో పెళ్లి చేసుకున్నందున, ఆ స్వాతి కుటుంబసభ్యులు కూడా రెండవ పెళ్లిని అంగీకరించి, మరియు స్వాతిని అదే ఇంట్లో ఉండేందుకు ఒప్పుకోవాలని ఆమెను మానసికంగా వేధించడం ప్రారంభించారు. వేధింపులు మరియు ఇతర సమస్యలకు సంబంధించి, పెద్దల ముందు పంచాయతీలను నిర్వహించారు, వారి ముందు పిటిషనర్ తన తప్పును ఒప్పుకొని, ఇక నుండి ఆమెను బాగా చూసుకుంటానని వాగ్దానం చేశాడు. మరియు తేదీ 02.04.2008న 2008 లో ఖమ్మం క్లాస్ I అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గారు D.V.C.No.8/2008లో ఆస్తికి సంబంధించి ఎలాంటి బదిలీ చేయకూడదు అని ఆదేశాలు జారీ చేసి , ఆ ఆదేశాలకి పూర్తి విరుద్ధంగా, పిటిషనర్ మెదక్ జిల్లాలోని పటాన్చెరు మండలం ఇస్నాపూర్ గ్రామానికి చెందిన సర్వే

నెం.311లోని 450 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమిని తన రెండవ భార్య స్వాతికి పేరు మీద బదిలీ చేశాడు.

5. ప్రతివాది నెం.1 యొక్క వాదన ఏమిటంటే, దర్యాప్తు అధికారికి ఆమె ఋజువులతో కూడిన భౌతిక మరియు డాక్యుమెంటరీ సాక్ష్యాలను అందించినప్పటికీ, అతను విచారణను సరైన విధంగా నిర్వహించలేదు మరియు పిటిషనర్ పై కేవలం సెక్షన్ 498-A IPC కింద నేరానికి మాత్రమే ఛార్జ్ షీట్ దాఖలు చేశాడు. కాబట్టి, అదనపు సాక్ష్యాలను సమర్పించడానికి, పంచాయతీదార్లు, ఇతర సభ్యులను విచారించడానికి, తనకు న్యాయం చేకూరేలా పత్రాలను గుర్తించడానికి అనుమతించాలని అప్పిలేట్ కోర్టును కోరుతూ ఆమె పైన పేర్కొన్న Crl.M.P. ని దాఖలు చేసింది.
6. పైన పేర్కొన్న పిటిషన్ను వ్యతిరేకిస్తు ప్రతిస్పందనగా పిటిషనర్ అప్పిలేట్ కోర్టు ముందు తన కౌంటర్ ను దాఖలు చేశారు, అందులో ప్రతివాది నెం.1 గారికి C.C.No.117/2011లో మెజిస్ట్రేట్ ముందు తన సాక్ష్యాన్ని సమర్పించడానికి పూర్తి అవకాశం ఇచ్చారని మరియు ట్రయల్ కోర్టు తన ముందు అందుబాటులో ఉన్న మొత్తం సాక్ష్యాలను పరిశీలించిన తరువాత సెక్షన్ 498-A IPC కింద నేరానికి పిటిషనర్ ను నిర్దోషిగా ప్రకటించిందని పేర్కొన్నారు. ఇంకా, సెక్షన్ 391 Cr.P.C కింద, అన్ని సంబంధంలేని పత్రాలను మరియు అదనపు సాక్ష్యాలను సమర్పించడానికి కోర్టు అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారని, అందులోని విషయాలు అతనిపై వేధింపుల ఆరోపణలకు ఎటువంటి సంబంధం లేకుండా ఉన్నాయి. ప్రాసిక్యూషన్ సాక్ష్యాలలోని లోపాలను పూరించడానికి మరియు పిటిషనర్ కు బాధ కలిగించేలా విషయాన్ని పొడిగించడానికి క్రిమినల్ పిటిషన్ (Crl.M.P.)ను ఉద్దేశ్యపూర్వకంగా దాఖలు చేయబడిందని ప్రత్యేకంగా పేర్కొన్నారు.
7. ఈ కేసును అప్పిలేట్ కోర్టు తేదీ 20.01.2017న క్రిమినల్ పిటిషన్ నెం. 226/2016ను క్రిమినల్ అప్పీల్ నెం.158/2015లో అంగీకరించి, కేసును ట్రయల్ కోర్టుకు తిరిగి పంపించింది. ఈ క్రింది విధంగా అనుమతించింది:

   "ఫలితంగా, అదనపు సాక్ష్యాలను నమోదు చేయడానికి మరియు పిటిషనర్ కేసుకు సంబంధించిన పత్రాలు మరియు మెటీరియల్ వస్తువులను మాత్రమే గుర్తించడానికి మరియు సంబంధంలేని రిజిస్టర్ చేసిన అమ్మకాల ఒప్పందాలను (సేల్ డీడ్) విడిచి పెట్టాలని ఒక నిర్దిష్ట ఆదేశంతో కేసును ట్రయల్ కోర్టుకు తిరిగి పంపించడం ద్వారా ఈ పిటిషన్ అనుమతించింది. పిటిషనర్ వైపు సాక్ష్యాలను నమోదు చేసి, ఆ సంబంధిత పత్రాలను గుర్తించి, మరియు రికార్డులను మూడు నెలల్లో ఈ కోర్టుకు తిరిగి పంపాలని ట్రయల్ కోర్టును ఆదేశించారు మరియు ట్రయల్ కోర్టు నుండి అదనపు సాక్ష్యాలను స్వీకరించే వరకు, ప్రధాన అప్పీల్ ను

ట్రయల్ కోర్టులో పెండింగ్ లో ఉంచాలని ఆదేశించారు. ప్రధాన అప్పీల్ ను తేదీ 24.04.2017 కు పోస్ట్ చేయబడింది, ఆ సమయంలో సంబంధిత పత్రాలను గుర్తించడం ద్వారా అదనపు సాక్ష్యాలను నమోదు చేసి, రికార్డును ఈ కోర్టుకు తిరిగి ఇవ్వమని ట్రయల్ కోర్టును ఆదేశించబడింది.

8. అయితే, తేదీ 20.01.2017 నాటి ఆదేశంతో బాధపడిన పిటిషనర్ Crl.R.C.No.520/2017ను దాఖలు చేసి ఆ ఆదేశాన్ని రద్దు చేయాలని కోరారు, మరోవైపు పిటిషనర్ కేసుకు సంబంధించిన పత్రాలు మరియు మెటీరియల్ వస్తువులను మాత్రమే గుర్తించాలని మరియు సంబంధంలేని రిజిస్టర్ చేసిన అమ్మకాల ఒప్పందాలను (సేల్ డీడ్) విడిచి పెట్టాలని ట్రయల్ కోర్టుకు ఇచ్చిన అప్పీలేట్ కోర్టు యొక్క పరిమిత ఆదేశంపై అసంతృప్తి వ్యక్తం చేస్తు, ప్రతివాది నెం.1 Crl.R.C.No.807/2017ను దాఖలు చేసి, అప్పిలేట్ కోర్టును Crl.M.P.No.226/2016 ను Crl.A.No.158/2015 లో పూర్తిగా అంగీకరించి తదితర ఆదేశం ఇవ్వాలని కోరింది.

9. Crl.R.C.No.520/2017లో పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీ C. శరణ్ రెడ్డి, Crl.R.C.No.807/2017లో పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీ B. బాలాజీ, ప్రతివాది నెం.1 తరపు న్యాయవాది శ్రీ CH. వేణు కుమార్, రాష్ట్రం తరపున హాజరైన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ విజ్రత్ అలీ వాదనలు వినిపించారు.

10. పిటిషనర్ తరపు న్యాయవాది తన వాదనలో, ప్రతివాది నెం.1 గారికి దర్యాప్తు అధికారి చేసిన దర్యాప్తుపై అసంతృప్తిగా ఉంటే, ఆమె ట్రయల్ కోర్టు ముందు నిరసన పిటిషన్ దాఖలు చేసి ఉండాలని వాదించారు. మరియు ప్రతివాది నెం.1 సాక్ష్యాల లోపాన్ని పూరించడానికి అదనపు సాక్ష్యాలను నమోదు చేయడానికి పిటిషన్ను దాఖలు చేసినట్లు ఆయన సమర్పించారు. దర్యాప్తు అధికారి చేసిన దర్యాప్తు వల్ల ప్రతివాది నెం.1 బాధపడినట్లయితే, విచారణ సమయంలోనే అదనపు సాక్ష్యాలను సమర్పించడానికి ట్రయల్ కోర్టు ముందు సెక్షన్ 311 CRPC కింద పిటిషన్ దాఖలు చేయడానికి ఆమెకు స్వేచ్ఛ ఉందని ఆయన వాదించారు. ప్రతివాది నెం.1 గుర్తించాలని ఉద్దేశిస్తున్న పత్రాలు సెక్షన్ 498-A IPC కింద నేరానికి సంబంధం లేనివి అని తెలిపారు. పిటిషనర్ తరపు న్యాయవాది తన వాదనలకు మద్దతుగా రాంభావు వర్సెస్ మహారాష్ట్ర రాష్ట్రం1 కేసులో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై, అలాగే G. వెంకటేశ్వర్ రావు V. నీలిమా2 కేసులో పూర్వపు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యొక్క తీర్పును ఆధారంగా చూపించారు.

11. మరోవైపు, ప్రతివాది నెం.1 తరపు న్యాయవాది, ఇది వరకట్న వేధింపులకు సంబంధించిన స్పష్టమైన కేసు కాబట్టి, CRPC సెక్షన్ 391 కింద దాఖలు చేసిన పిటిషన్ను న్యాయస్థానం పూర్తిగా అంగీకరించాలని, అలాగే పిటిషనర్ వివాహ సమయంలో ప్రతివాది నెం.1 వారి నుండి రూ.1,50,000/- మొత్తం, గృహ వస్తువులు మరియు ఆభరణాలు అందుకున్నప్పటికీ అదనపు కట్నం కోసం వేదనకి గురి చేశాడని చెప్పారు. ప్రతివాది నెం.1 తరపు న్యాయవాది ఇంకా వాదిస్తూ, A.P పోలీస్ మాన్యువల్ (పేరా 537-1 (జి) (అనుబంధం-1) ప్రకారం వివాహిత మహిళలపై దౌర్జన్యం మరియు వేధింపుల కేసులకు సంబంధించి, సాధారణంగా డబ్బు లేదా ఆస్తి కోసం నిరంతర డిమాండ్లపై మౌఖికంగా చేసిన ఆరోపణలు ఉంటే, దర్యాప్తు అధికారి సరైన పరిస్థితిని తెలుసుకోవడానికి సాధ్యమైనంత ఎక్కువ మంది సాక్షులను నైపుణ్యంగా విచారించాల్సి ఉంటుందని వాదించారు. కానీ ప్రస్తుత కేసులో దర్యాప్తు అధికారి పిటిషనర్ తో కుమ్మక్కైయ్యారు మరియు సరైన దర్యాప్తు చేయడానికి మరియు భౌతిక సాక్ష్యాలను పరిశీలించడానికి కావలసిన ప్రాథమిక మార్గదర్శకాలను పాటించడంలో విఫలమై చివరికి తప్పుడు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ప్రతివాది నెం.1 సెక్షన్ 391 Cr.P.C కింద దాఖలు చేసిన పిటిషన్ తోపా అప్పిలేట్ కోర్టు ముందు తన కేసును నిరూపించడానికి చాలా పత్రాలను సమర్పించారని, అయితే అప్పిలేట్ కోర్టు ట్రయల్ కోర్టును ఆ పత్రాలలో కొన్నింటిని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని మరియు కొన్నింటిని విస్మరించాలని ఆదేశిస్తూ తప్పుడు ఉత్తర్వును జారీ చేసింది.

12. న్యాయమైన తీర్పు రావడానికి, ఈ న్యాయస్థానం సెక్షన్ 391 Cr.P.C యొక్క నిబంధనను సూచించడం సముచితమని భావిస్తుంది, దాని కింద Crl.M.P.No.226/2016 అప్పిలేట్ కోర్టు ముందు దాఖలు చేయబడింది, అది ఈ క్రింది విధంగా ఉంది:

> 391. అప్పిలేట్ కోర్టు మరింత సాక్ష్యాన్ని తీసుకోవచ్చు లేదా దానిని తీసుకోవాలని ఆదేశించవచ్చు.
>
> (1) ఈ అధ్యాయం కింద ఏదైనా అప్పీల్ ను విచారించేటప్పుడు, అప్పిలేట్ కోర్టు, అదనపు సాక్ష్యం అవసరమని భావిస్తే, దాని కారణాలను నమోదు చేయాలి మరియు ఆ సాక్ష్యాన్ని స్వయంగా తీసుకోవచ్చు లేదా మెజిస్ట్రే ద్వారా లేదా అప్పిలేట్ కోర్టు హైకోర్టు అయినప్పుడు, సెషన్ కోర్టు లేదా మెజిస్ట్రేట్ ద్వారా తీసుకోవాలని ఆదేశించవచ్చు.
>
> (2) సెషన్ కోర్టు లేదా మెజిస్ట్రేట్ అదనపు సాక్ష్యాన్ని తీసుకున్నప్పుడు, అప్పిలేట్ కోర్టుకు అటువంటి సాక్ష్యాన్ని ధృవీకరించాలి, ఆ తరువాత అటువంటి కోర్టు అప్పీల్ను పరిష్కరించడానికి ముందుకు సాగాలి.

(3) అదనపు సాక్ష్యం తీసుకున్నప్పుడు నిందితుడికి లేదా అతని న్యాయవాదికి హాజరయ్యే హక్కు ఉంటుంది.

(4) ఈ సెక్షన్ కింద సాక్ష్యం తీసుకోవడం అనేది విచారణ లాగా భావిస్తూ, అధ్యాయం XXIII యొక్క నిబంధనలకు లోబడి ఉండాలి.

13. అందులోని విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటే, సెక్షన్ 391 కోడ్ ప్రకారం కోర్టుకు అదనపు సాక్ష్యం అవసరమని భావిస్తే, అప్పిలేట్ దశలో అదనపు సాక్ష్యాలను అంగీకరించడానికి అధికారం ఉంది. కానీ, అదే సమయంలో, అ అధికారాన్ని వినియోగించేటప్పుడు అది విచక్షణా స్వభావం కలిగి ఉందని మరియు సాక్ష్యాలలోని లోపాలను, అంతరాలను పూరించడానికి దానిని ఉపయోగించకూడదు. ఆ దశలో, ఈ న్యాయస్థానం రాజస్థాన్ రాష్ట్రం వర్సెస్ ఆశారాం 3 కేసులో గౌరవనీయమైన అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సూచిస్తుంది, అందులో న్యాయస్థానం ఈ క్రింది విధంగా తీర్పు ఇచ్చిందిః

16. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 311 రెండు భాగాలను కలిగి ఉంటుంది; మొదటిది విచారణ, విచారణ లేదా ఇతర ఏ దశలోనైనా ఏ సాక్షినైనా పిలిపించే అధికారాన్ని కోర్టుకు ఇస్తుంది, ఆ వ్యక్తి సాక్షిగా జాబితా చేయబడినా లేదా సాక్షిగా పిలవకపోయినా హాజరైనప్పటికీ. రెండవది, కేసు యొక్క న్యాయమైన నిర్ణయానికి అతని సాక్ష్యం అవసరమని అనిపిస్తే, ఇప్పటికే విచారించిన ఏ వ్యక్తిని అయినా రీకాల్ చేసి తిరిగి విచారించే అధికారం ట్రయల్ కోర్టుకు ఉంది. మరోవైపు, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 391 కింద విచక్షణను క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 311 తో పోలిస్తే కొంత ఎక్కువ పరిమితం అని చెప్పాలి, ఎందుకంటే అప్పిలేట్ కోర్టు అప్పీల్తో వ్యవహరిస్తోంది, ట్రయల్ కోర్టు విచారణకు గురైన వ్యక్తి యొక్క నేరం లేదా ఇతర విషయాలకు సంబంధించి నిర్ధారణకు వచ్చిన తరువాత. అప్పిలేట్ కోర్టు సాక్ష్యాలను లోతుగా మరియు వివరంగా పరిశీలించవచ్చు, అయినప్పటికీ, అది ట్రయల్ కోర్టు యొక్క అన్ని శక్తులను కలిగి ఉండదు, ఎందుకంటే అది ఇప్పటికే తీర్పు ప్రకటించిన కేసులతో సంబంధం కలిగి ఉంటుంది. (నా ద్వారా అండర్లైన్ చేయబడింది).

14. కాబట్టి, అప్పిలేట్ కోర్టు ట్రయల్ కోర్టును అదనపు సాక్ష్యాలను రికార్డు చేయాలని ఆదేశించేటప్పుడు, ప్రతిపాదిత అదనపు సాక్ష్యం లేదా నమోదు చేయబడే అవకాశం ఉన్న సాక్ష్యం అప్పీల్ను పరిష్కరించడానికి ఏదైనా సహాయపడుతుందా లేదా ప్రతివాది పక్షం దాన్ని రికార్డు చేయించకపోవడంలో న్యాయపరంగా ఏమైనా తప్పు జరిగిందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని

ఆలోచించాలి, ఎందుకంటే ట్రయల్ కోర్టు ఇప్పటికే వివాదం పై నిర్ణయం తీసుకొని, తన తీర్పు ప్రకటించింది.

15. ఈ కేసులో, తేదీ 04.01.2008న పిటిషనర్ పై కేసు నమోదు చేయబడింది మరియు ప్రారంభంలో కేసును సంగారెడ్డిలోని ఫస్ట్ క్లాస్ అదనపు జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఫైల్లో C.C.No.109/2008గా నమోదు చేయబడింది, తరువాత దానిని సంగారెడ్డిలోని జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ (ప్రోహిబిషన్ & ఎక్సైజ్ నేరాల కోసం ప్రత్యేక కోర్టు) కోర్టుకు బదిలీ అయి, C.C.No.117/2011గా పునర్నమోదు అయినది, అందులో మొత్తం విచారణ నిర్వహించబడింది మరియు తేదీ 29.01.2013న పై తీర్పు ప్రకటించబడింది. కాబట్టి, నేర నమోదు మరియు తీర్పు ప్రకటన మధ్య ఐదు సంవత్సరాల సమయం గడిచింది. ప్రతివాది నెం.1కి దర్యాప్తు లేదా విచారణ సక్రమంగా జరగలేదని మరియు భౌతిక సాక్ష్యాలను సేకరించలేదని ఏదైనా అభ్యంతరాలు ఉంటే, ఆ అభ్యంతరాలను ట్రయల్ కోర్టులోనే సాక్ష్యాలను అదనంగా తీసుకోవాలని కోరుతూ సెక్షన్ 311 Cr.P.C. కింద పిటిషన్ దాఖలు చేయడానికి ఆమెకు ఐదేళ్ల సమయం ఉంది. అటువంటి విధానాన్ని అనుసరించకుండా, ఆమెకు తగినంత సమయం మరియు అవకాశం ఉన్నందున, ప్రతివాది నెం.1 అప్పిలేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జహిరా హబీబుల్లా H. షేక్ మరియు ఇతరులు వర్సెస్ గుజరాత్ రాష్ట్రం మరియు ఇతరులు కేసులో అత్యున్నత న్యాయస్థానం ఈ క్రింది విధంగా తీర్పు ఇచ్చిందిః

> 27. క్రిమినల్ పిటిషన్ కోడ్ సెక్షన్ 311 యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే, విలువైన సాక్ష్యాలను రికార్డులోకి తీసుకురావడంలో లేదా ఇరువైపుల నుండి పరిశీలించిన సాక్షుల వాంగ్మూలాలలో అస్పష్టత కారణంగా న్యాయం విఫలమవకూడదు. కేసు యొక్క న్యాయమైన నిర్ణయానికి అది అవసరమా అనేది నిర్ణయాత్మక అంశం. ఈ సెక్షన్ కేవలం నిందితుడి ప్రయోజనం కోసం మాత్రమే పరిమితం కాదు, సాక్ష్యం ప్రాసిక్యూషన్ కేసుకు మద్దతు ఇస్తుంది కాబట్టి మాత్రమే ఈ సెక్షన్ కింద సాక్షిని పిలవడం అనేది కోర్టు తన అధికారాలను వినియోగించడం తప్పుగా భావించబడదు. ఈ సెక్షన్ ఒక సాధారణ సెక్షన్, ఇది కోడ్ కింద అన్ని ప్రక్రియలు, విచారణలు మరియు ట్రయల్స్ కు వర్తిస్తుంది మరియు అటువంటి ప్రక్రియలు, విచారణ లేదా విచారణ యొక్క ఏ దశలోనైనా ఏ సాక్షికైనా సమన్లు జారీ చేయడానికి మెజిస్ట్రే కు అధికారం ఇస్తుంది. సెక్షన్ 311లో ముఖ్యమైన వ్యక్తీకరణ " ఈ కోడ్ కింద ఎటువంటి విచారణ లేదా ట్రయల్ లేదా ఇతర ప్రక్రియ యొక్క ఎటువంటి దశలో" అని ఉంటుంది. అయితే, ఈ సెక్షన్ కోర్టుకు సాక్షులను పిలిపించడంపై చాలా విస్తృతమైన

అధికారాన్ని కల్పిస్తున్నప్పటికీ, దానిని న్యాయపరంగా వినియోగించాలి, ఎందుకంటే అధికారం ఎంత విస్తృతంగా ఉంటే, న్యాయపరంగా వర్తింపజేయాల్సిన అవసరం అంత ఎక్కువగా ఉంటుంది.

16. ఇంకా, నేర నమోదు ప్రారంభమైనప్పటి నుండి విచారణ కోర్టులో తీర్పు ప్రకటించే తేదీ వరకు విచారణ యొక్క ప్రతి దశలో, ఇక్కడ పిటిషనర్ సెక్షన్ 498-A IPC కింద నేరానికి మాత్రమే విచారణ చేయబడుతున్నాడని, చట్టంలోని ఇతర సెక్షన్ల కింద కాదని ప్రతివాది నెం.1 అవగాహనతో ఉన్నారు. అయితే, తీర్పు వెలువడటానికి ముందు ఏ సమయంలోనైనా ఏదైనా అభియోగాన్ని మార్చడానికి లేదా జోడించడానికి కోర్టుకు అధికారం ఇచ్చే సెక్షన్ 216 Cr.P.C. కింద ఆమె ఒక దరఖాస్తును దాఖలు చేసి ఉండవచ్చు. అలాంటి అవకాశాన్ని ఉపయోగించుకోకుండా, ప్రతివాది నెం.1 అప్పిలేట్ దశలో సెక్షన్ 391 Cr.P.C. కింద పిటిషన్ దాఖలు చేశారు, అది మరొకసారి సాక్ష్యాల లోపాలను పూరించేందుకు ప్రయత్నమే అని అభిప్రాయపడ్డారు.

17. దర్యాప్తు నిర్వహించడంలో దర్యాప్తు అధికారి చేసిన నిర్లక్ష్యంపై సంబంధించి, ఆ విషయాన్ని ప్రతివాది నెం.1 ట్రయల్ కోర్టులో విచారణ సమయంలో తెలపలేదు మరియు కేసు కొనసాగించడానికి అనుమతించింది మరియు కేసు నిర్దోషిగా ప్రకటించిన తరువాత, ఆమె అప్పీల్ దాఖలు చేసిన తరువాత, సెక్షన్ 391 Cr.P.C. కింద పిటిషన్ దాఖలు చేసింది.

18. ప్రతివాది నెం.1 సెక్షన్ 494 IPC కింద నేరానికి పిటిషనర్‌పై ప్రైవేట్ ఫిర్యాదు చేసినట్లు మరియు అదే పోలీసులకు పంపబడినదిగా, వారు ఆ కేసును క్రైమ్ నం.36/2013 గా నమోదు చేసినట్లు, మరియు ఆ కేసు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నట్లు కూడా ఈ కోర్టు దృష్టికి తీసుకురాబడింది.

19. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రతివాది నెం.1 దాఖలు చేసిన పత్రాల ద్వారా, పిటిషనర్ స్వాతి అనే మహిళతో రెండవ వివాహం చేసుకోవడం, ఆమె దానికి సంబంధించిన వేరే విచారణలను ఇప్పటికే మొదలుపెట్టినందున, అది దాని స్వంత దారిలో సాగుతుంది.

20. పై విశ్లేషణను మరియు పైన పేర్కొన్న గౌరవనీయ సుప్రీంకోర్టు తీర్పులలో ప్రతిపాదించిన సూత్రాలను పరిగణనలోకి తీసుకుని, ఈ న్యాయస్థానం సెక్షన్ 391 Cr.P.C. కింద దాఖలు చేసిన పిటిషన్ను అప్పీల్ కోర్టు అంగీకరించకూడదని అభిప్రాయపడింది.

21. తదనుగుణంగా, క్రిమినల్ రివిజన్ కేసు నం.520/2017 ఆమోదించబడింది. తేదీ 20.01.2017న Crl.M.P.No.226/2016 లో Crl.A.No.158/2015 పై ప్రత్యేక జడ్జి, SC & ST (PoA) యాక్ట్-కమ్-V అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి, మెదక్, సంగారెడ్డి కోర్టు నుంచి జారీ

చేయబడిన ఆర్డర్‌ను రద్దు చేయడం జరిగింది. తద్వారా, ప్రతివాది నెం.1 దాఖలు చేసిన క్రిమినల్ రివిజన్ కేసు నం.807/2017 కొట్టివేయబడుతుంది.

22. ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పులపై లేదా అప్పీలేట్ కోర్టు చేసిన వ్యాఖ్యలపై ఈ కోర్టు ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని గమనించాల్సిన అవసరం ఉంది. అందువల్ల అప్పిలేట్ కోర్టు తన ముందు పెడింగ్ లో ఉన్న అప్పీల్‌ను రికార్డులో అందుబాటులో ఉన్న విషయాలపై ఆధారపడి కొనసాగించమని ఆదేశించబడింది.

23. కొనసాగింపుగా, ఈ రెండు క్రిమినల్ రివిజన్ కేసులలో పెండింగ్‌లో ఉన్న వివిధ పిటిషన్లు ఏవైనా ఉంటే, అవి మూసివేయబడతాయి.